# ధర్మసాధని

[శ్రీ బ్రహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮. | కాకినాడ:—శనివారము, ౧౬, ఏప్రిలు, ౧౯౨౧. | చందా సం॥ రు. ౩

సంచిక ౧౬. | 16 1921 | విడిసంచిక అ ౧.

## ఓమ్.

ప్రేమస్వరూపా! మా హృదయమును ఉదారము చేయుము. యథార్థమైన ప్రేమను మాలో వర్ధిల్ల జేయుము. పలువిధములైన కడగండ్ల గుడుచుచు దరిలేని దుఃఖాబ్ధియందు దోగాడుచున్న యెల్లమానవులను మేము త్రికరణశుద్ధిగా ప్రేమించునట్లు చేయుము. తిన తిండిలేక మలమల మాడుచున్న బీదజనులను ప్రేమించునట్లు చేయుము. కట్ట గుడ్డలేక చలిబాధ కోర్వజాలక వడియుచున్న కోట్లకొలది ప్రజల ప్రేమించునట్లు చేయుము. ఇల్లు వాకిళ్లు లేక చెట్లక్రింద ను పంచలక్రిందను ప్రొద్దులు పుచ్చుచున్న భాగ్యహీనులపై జాలికలుగునట్లు చేయుము. క్రూరాత్ముల దుండగములకు గురియై అక్రమముగా బాధల ననుభవించుచున్న అమాయకులపై ప్రేమ కలుగునట్లు చేయుము. ధర్మాధర్మ వివేకరహితులై దుర్వృత్తులం బ్రవేశించి మానవ ప్రకృతిని మంటగలుపుచున్న మనుష్యుల ప్రేమించునట్లు చేయుము. సురాపానాది వ్యసనములకు లోనై సకల భోగ భాగ్యములకును వెలియై తమ్ము నుతమకుటుంబమును విచార సముద్రమున ముంచుచున్న మనుజులను కనికరించునట్లు చేయుము. ఎల్లప్పుడు నిన్న మదినుంచుకొని నీకు ప్రీతికరమగు సేవ సలుపునట్లు కటాక్షింపుము.

— —

## అహింస.

మహా నహింసయే యుత్తమంపు ధర్మమన్న భీ
ష్మాచార్య మణికి జోహారు లొసగి
భూతకారుణ్యంబు బోధించి మించిన
బుద్ధమూర్తికి దయాస్ఫూర్తి కెరగి
పతితుల నుద్ధరింపగ దీక్ష బూనిన
బసవేశ్వరుని కృపా పటిమ దెలిసి
కడజాతికైన సుజ్ఞానామృతం బిడ్డ
రామానుజుని దయారసము నెంచి
నిఖిలజీవులయందు నెనరుగల్గిన జ్ఞాన
ధనుని కబీరు దాసుని భజించి
జన్నాలపేరట జంతుల జంప రా
దన్న మధ్వాచార్యు నభినుతించి
తలలు ఖండించు మంత్రాలు వేదాల లే
వన్న దయానందు సన్నుతించి
సాగుమానము పేరి జనహింస మాన్పిన
రామమోహను దయాధాము మెచ్చి
నరబలుల్ మాన్పి పుణ్యము గట్టుకొన్నట్టి
బెంటింగు ప్రభువర్యు ప్రేమనరసి
సర్వసమత్వంబు చాటిచెప్పిన యేసు
క్రీస్తు కీర్తికి భక్తి గేలుమోడ్చి
హింస తప్పనుచు శాసించిన ధర్మవ
ర్ధను నయ్యశోకవర్ధను నుతించి
దుష్టమృగములనే మైత్రి...డ గన్న
వర్ధమాన మహావీరస్వామి మ్రొక్కి
జగముల కహింస గిరపు నజాతశత్రు
నతుల శాంతాత్ము గాంధిమహాత్ము దలతు.

మా. వేంకట నర...

# భారత జాతీయత.

—0:0:0—

[శ్రీ రవీంద్రనాథ ఠాకూరు గారు.]

## III.

కేవల భౌతికమైన సంపదలు గాక యెవరు నైతిక సంపదను, ఆధ్యాత్మిక సంపదను కలిగి యుందురో అట్టివారిని ఆహూయను చేసి గౌరవస్థానము నీయగలిగిన భవిష్యత్కాలము, ఉండియున్నదనియు అట్టివారికొరకు యెదురు చూచుచున్నదనియు, మనము నిశ్చయముగా గ్రహించవలెను. తన అందుబాటులో నున్న విషయములకు దూరముగ నుండి సత్ఫలముల నీయదగియుండిన ఉన్నతాశయములను పొందుటకు ప్రయత్నములను సలుపుటయే, భ్రమ ప్రమాదములకు లోనైన వర్తమాన వ్యవహారములను, ఏనాడో గడచిపోయి కొంతవరకు మాత్రమే తన విజ్ఞానమును చూపగలిగిన భూతకాల విషయముల మీదను, ఆధారపడక తన హృదయమున అనేకమైన ఉన్నతాదర్శములను పెట్టుకొని యెన్నిరీతులనో యావత్సర్వ మానవ ప్రపంచమును ఔన్నత్యము పొందింప జేయ గలిగిన సత్విషయములను ఇముడ్చుకొన గలిగిన భవిష్యత్కాలము వంక చూచుచు తన అభివృద్ధిని నిర్ణయించుకొనుటయే మానవుని పని.

పాశ్చాత్య దేశముల సంపర్కము భారత దేశమునకు కలుగుట నిజముగా పరమేశ్వరుని యొక్క విధానమే. కాని ప్రాచ్య దేశము యొక్క గొప్పతనమును పాశ్చాత్య దేశములకు చూపి ప్రపంచ నాగరికతకు ప్రాచ్యదేశములు అర్పింపగలిగిన మహా కానుకలు గలవను సంగతిని, పాశ్చాత్య దేశములకు చెప్పగలవారు కావలసియున్నారు. భారత దేశము పాశ్చాత్య దేశమునుండి భిక్ష మెత్తుకొను దేశము కాదు. ఈవిషయమును పాశ్చాత్య దేశములు గుర్తింపక పోయినను, పాశ్చాత్య నాగరికతను అశుభమైనను శుభమైనను విసరి పారవేసి మనకుండిన స్వల్పములోనే స్వాతంత్ర్యముతో పడియుండుమని చెప్పువాడను కాను. మనము మిక్కుటమైన స్నేహమునే చేయుచుండవలెను. ఇంగ్లండు దేశము ప్రాచ్యప్రతీచ్య దేశములను కలుపుటకును ఎక్కువ స్నేహభావముతో నుండునట్లు చేయుటయును నడుమనుండుట పరమేశ్వరుని యుద్దేశమైనచో నే నతి భక్తి శ్రద్ధలతో నంగీకరింతును. నాకు మానవ స్వభావమునందు నెక్కువ విశ్వాసము కలదు. పాశ్చాత్య దేశములు తమ ద్వారమున యీశ్వరుడే సందేశమును బయలు పరచుటకు తలపెట్టెనో ఆయుద్దేశమును భంగపరచుచుండుటను చూచునప్పుడే నాకు మిక్కిలి విచారము కలిగి పాశ్చాత్య నాగరికతను ఖండించుచుందును. తన బలమును శక్తిని స్వార్థపరత్వము కొరకు వినియోగపరచి పాశ్చాత్య దేశము ప్రపంచమునందొక పెనుభూతముగా తయారగు కాడవలెను. తన యొక్క ప్రాపంచిక బుద్ధినే మానవకోటికి నేర్పవలెననుటయే తన పరమావధిగా జేసికొనక ప్రపంచమునుండియు, ప్రపంచ బాధలనుండియు, పరిశుద్ధమైన ఆత్మస్వరూపమును విడిపరచుటయే తన ప్రయత్నముగా నుండవలెను.

నాకీ వ్యతిరేకభావము ఏదో యొక జాతిమీద మాత్రమే కాదు. ఈపాశ్చాత్య జాతీయభావము మీదనే యుండియున్నది. ఈజాతి యన నేమి? మానవసంఘముయొక్క క్రమ పద్ధతితో గూడిన శక్తియొక్క స్వరూపమే 'జాతి' యను పేర పిలువబడుచున్నది. ఈ సంస్థాపన మెల్లప్పుడును మానవులను, శక్తి సామర్థ్యములు గల వారిగ మార్చుటకే ప్రయత్నము సలుపుచుండును. శక్తి సామర్థ్యముల కొరకు చేయు ఈప్రయత్నమే మానవులకు సహజముగా నుండు స్వార్థత్యాగ భావమునకును, కల్పనా భావమునకును వలసిన శక్తిని వారినుండి లాగివేయుచున్నది. అందుచేత మానవుని యొక్క త్యాగభావము అతని యొక్క పరమావధియైన నైతిక సంపాదనమునకు తోడ్పడక, కేవలము యంత్రమువలె నుండిన సాంఘిక క్రమ పద్ధతిని పోషించుటకు తోడ్పడుచున్నది. ఈపని చేయుటతోడనే తన కర్తవ్యము ముగిసిపోయినదని మానవుడు సంతుష్టి చెందుటనే, తాను మానవ సంఘమునకు మిక్కిలి హానికరముగా నగుచున్నాడు. తన నైతిక బలముచే సంపాదింపబడినది గాక కేవలము తన బుద్ధిచే కల్పింపబడిన యీసాంఘిక యంత్రమునకు తన బాధ్యతను, అంతరాత్మ ప్రబోధమును, ఒప్పగించి తాను ధన్యుడనైతినని తలచుచున్నాడు. ఈ సాధనమువలన స్వాతంత్ర్యము నపేక్షించు జనులు, ప్రపంచములో బానిసత్వమును ప్రవేశపెట్టి, తమ విధాయక కృత్యము ముగిసిపోయినదని ఆనందపడుచున్నారు. స్వభావ సిద్ధముగా, న్యాయబుద్ధితో నుండగలిగిన మానవులు యీవిధముగా తమ యోచనలలోను, కార్యములలోను, మిక్కిలి అన్యాయవంతులు కాగలుగుదురు. మీదు మిక్కిలి ప్రపంచమునకు మేలు చేయుచున్నామనియే తలంతురు. ధర్మభావము గలిగిన మనుష్యులే క్రమముగా తమ గొప్ప కొరకు, తమ క్రిందనుండెడి వారి హక్కు స్వాతంత్ర్యములను హరించుచుందురు. ఇట్లు చేయుటలో వారి హక్కులను తాము కబళించుచున్నామనియెడు మాటను మరచుటయే గాక అంతకంటె గొప్పతనమును పొందుటకు తగిన అర్హత లేనందులకు తిరిగి వారినే నిందించుచుందురు. సాధారణముగా చిన్న చిన్న వర్తక వ్యాపారముల యందును, ఉద్యోగములందును కూడ మనుష్యులలో బండబారిన తనము, ప్రేమ జాలి మొదలగు సద్గుణ రాహిత్యమును, మనము చూచుచున్నాము. ఈవిధముగా నడుపబడు యంత్రము ఎల్లప్పుడును ధనమును, అధికారమునే సంపాదించుటకు పూనుకొను యీ ప్రపంచములో, ఎంత నైతిక హానిని, కరకు తనమును కలిగించుచున్నదో ఊహించుకొన వలెనే గాని చెప్ప శక్యము గాదు.

# కథ.

ఒక పండితుడు శాక్యుడను మహాఋషిని సందర్శించి "స్వామీ! ఈపాటలీ పుత్రమున జరద్గవుడను భక్తుడు గలడు. లోకు లాతనిని మాయావాది యని కృపణుడని పలు తెఱంగుల నిందింపుచు మాటలాడు చున్నారు. ఆతనిగూర్చి నీయభిప్రాయ మేమి? యని ప్రశ్నించెను.

శాక్యు డది విని జరద్గవుని బాహ్యచరిత్రమును బట్టి విచారించిన నాత డెంతయు బుణ్యపురుషు డని యె నాయభిప్రాయము. లోపల నెట్టివాడో ఆంతరంగిక జ్ఞానము నాకు లేదు.

తే॥ గీ॥ మంచివాడని తోచిన మనుజు నెల్ల
గౌరవింపగ వలయు నిక్కముగ వాని
యంతరంగాన నేమున్న దరయ నేల
పోస్టుబంటు సోదాచూడ బోవ డిల్లు.

కావున సత్యమిథ్యా విమర్శనము మానవమాత్రులకు దుర్లభము. కాక సజ్జనులగు వారి కన్యుల ఆంతరంగిక విషయములు కనుగొనవలసిన పనిలేదు. తనయందు యోగ్యత గలదేని యెల్లవారును యోగ్యులే యగుచున్నారు.

తే॥ గీ॥ చెడ్డవారని జనులను చెప్పవారు
మంచివారైన నెల్లరు మంచివారె
యెఱ్ఱటద్దాలతో జూచి యిహమె యెఱ్ఱ
దనుటకంటె నద్దము దీసి కనుట మేలు.

## ప్రకృతి గీతము.

చుక్క కనువిచ్చి చూచిన జూడగలదు
భ్రమరి మధువును ద్రావిన ద్రావగలదు
నళిని తొంగజూచి నవ్విన నవ్వగలదు
కోకిలము మావిచిగురుల గూర్చిపోయి
పంచమ స్వరంబు పాడిన బాడగలదు
చాతకం బాకటను మేఘ జలము కొరకు
అరసి మెలుగెత్తి యరచిన యరవ గలదు
గాని తనలోటు చెప్పరు మానధనులు
మానసము వీడ రెపుడు విజ్ఞానవిదులు
అటులె తమలోటు చెప్పరు కుటిలమతులు
మానసము వీడ రెప్పడ జ్ఞాను లరయ
నే ననేకులతో గూడి యేగినాను
నిలిచి నాభావ మెవరును దెలియలేదు
పండుటాకు ఖర్జూర్వును తరుషండ మొకట
కలకదేఱు సు నిలవున్న కొలనిజలము
సైకతపు నేల గాలిచే నదును బడును
అగ్ని జ్వాలను వర్జించి యారిపోవు
గాని మానవ హృదయ సంగతుల నరయు
దారి గనరాదు జూపెడు వారు లేరు.

ఉమర్ అలీషా.

## త్రాగుడుపై దండయాత్ర.

——:o:-:o:-:o:——

ఢిల్లీలో పాకీవాం డ్రి నెలారంభమున పంచాయితీ సభ జరపి, తా మింతటినుండి త్రాగుటను మానెదమనియు, శపథమునకు విరుద్ధముగ నెవ్వడయిన త్రాగిన యెడల వానిని ప్రతిచెప్పుతో ౫ం దెబ్బలు కొట్టి వాని మీసము నొకవైపున గొరిగించి వానికి ౫ గవ్వలు జరిమానా విధించుటకును, ఇట్టి శపథము గైకొన్న పాకీవాడు రహస్యముగ ద్రాగుచున్న యెడల వానిని పట్టి యప్పగించిన పాకీవానికి రు ౧-౮-౦ చొప్పున బహుమానము నిచ్చుటకును పంచాయితీ వారు నిర్ణయించిరి. బ్రాహ్మణులు, పెద్దనాయకులు, ఇతర బ్రాహ్మణేతర ప్రముఖులు నిర్భయముగ త్రాగుచు సంఘమున తల యెత్తి తిరుగుచున్నారు. ఢిల్లీ పాకీవాండ్రకు కల్గిన వివేకమును వీరికి కూడ శీఘ్రముగ భగవంతు డనుగ్రహించును గాక. త్రాగుడు, పోగాకు, బోగము మేళములు మన సంఘము నింకను పీడించుచున్నవి. వీని నుండి దేశమునకు త్వరగా విముక్తి కలుగకున్నచో మనము వర్ధిల్లనేరము.

దుగ్గిరాల ప్రకాశరావు.

## హిందూదేశ జనసంఖ్య.

క్రొత్త జనాభా ప్రకారము, హిందూదేశపు జనసంఖ్య 319,000,000 కన్న కొంచెము పైగ నున్నది. 1911 సంవత్సరమున 315,000,000 లకు పైగ నుండెను. ఇందునుబట్టి పది సంవత్సరములలో హిందూదేశపు జనసంఖ్య విశేషముగ పెరుగలేదని గ్రహింపవచ్చును. ఆర్థికదుస్థితియు, వ్యాధుల వ్యాపకము

సత్యమేవ జయతే

16 1921

శనివారము, ౧౬, ఏప్రిలు, ౧౯౨౧.

# శ్రీ వీరేశలింగ జయంతి.

——o:o:o——

శ్రీ వీరేశలింగ జయంతి సమీపించుచున్నది. చైత్ర శుద్ధ త్రయోదశీ బుధవారమే (౨౦ వ ఏప్రిలు) ఆ మహాత్ముని జన్మదినము. శ్రీ వీరేశలింగ పండితుడు విసుగు విరామము లేక దాదాపుగా ఏబది సంవత్సరములు ఆంధ్రదేశోన్నతికై పాటుబడి కీర్తిశేషుడయ్యెను. ఆ మహాపురుషుడు చేసిన అసాధారణ కృషియొక్క ఫలితములను నేడు మనము తెనుగు దేశమునందు సుస్పష్టముగా గాంచుచున్నాము. ఏ ప్రాంతమున జూచినను ఆంధ్రభూమి జీవకళలతో విలసిల్లుచున్నది. సాంఘిక విషయములందు సదాచారాభిముఖమై కనబడుచున్నది. మత విషయమున నూతనాభిప్రాయ స్వీకరణమునందు నుత్సాహమును కనబఱచుచున్నది. రాజకీయముగా నే దేశ భాగమునకును దీసిపోక ముందడుగు వేయుచున్నది. సర్వ విధములను, మన ఆంధ్రదేశము పురోగామియగుటకు శ్రీ వీరేశలింగ పండితుడే ముఖ్యకారకుడనుటకు సంశయ మావంతయినను లేదు.

సకల శాస్త్ర పారంగతుడై, మహా విద్వాంసుడై శ్రీ వీరేశలింగము గారు జీవితరంగమున ప్రవేశించునప్పటికి ఆంధ్రదేశము గాఢనిద్రయందు దేలుచుండెను. ప్రజలలో విద్యావ్యాప్తి అత్యల్పముగా నుండెను. మూఢాచారము లనేకములు సంఘమును బట్టి పీచ్చలవిడిగా వ్యాపించియుండెను. స్త్రీల స్థితి మిక్కిలి శోచనీయముగానుండెను. బాలికలకు విద్య చెప్పించుట మహాపాపముగా పరిగణింపబడుచుండెను. కన్నకుమారితలను ధనాశాగ్రస్తులై వృద్ధవరులకు తలిదండ్రులు అంటకట్టుచుండిరి. యథావిధిని పునర్వివాహ మాడజాలక వితంతుకాంతలు పల్వురు నిరంతరము దుఃఖ సముద్రమున దోగాడుచుండిరి. మనస్థైర్యము లేని భర్తృహీనలు చెడు మార్గముల దొక్కి సంఘమునకు కళంకము కలిగించుచుండిరి. ఇట్టి తరుణమున వీరేశలింగ పండితుడు మహాశూరుడై ధర్మ సంస్థాపనమునకై నడుము గట్టి నిలువబడెను. ఈ మహాత్కార్య సాధనమునకు గావలసిన యోగ్యతలెల్ల ఈ వీరశిఖామణియందు గుమిగూడియుండెను. అతండు సర్వ ధర్మశాస్త్ర పరిజ్ఞానమును సంపాదించియుండెను. చక్కని ఆంధ్రభాషాపాండిత్యమును గల్గియుండెను. కార్యసాధకునికి వలసిన ధైర్యమును, సాహసమును, విశ్వాసమును, పట్టుదలయును మెండుగా గల్గి నా మహానుభావునియం దమరి యుండెను.

అల్ప సంస్కరణములతో ప్రారంభించి సంఘ సౌష్ఠవమునకు వలసిన సకల సంస్కారములను సంఘమున ప్రవేశపెట్టుటకు ఆ మహాత్ముడు పూనికతో ప్రయత్నించెను. స్త్రీ విద్యను సంఘమున ప్రవేశపెట్టెను. కన్యాశుల్కములు నీచములను భావమును గలిగించెను. అతిబాల్య వివాహములు అడగిపోవునట్లు చేసెను. రజస్వలానంతర వివాహములకు దారిచూపెను. మద్యపానము దూష్యమని స్పష్టపఱచెను. వేశ్యాసమాదరము పరమ తుచ్ఛమని ప్రకటించెను. కుల స్త్రీలవలె వివాహమాడుట వేశ్యలకు గౌరవాస్పదమను బుద్ధి గలిగించెను. మౌఢ్య సంజాతము విగ్రహపూజను విడనాడి ఏకేశ్వరుని యారాధించుట యావశ్యకమని వ్యక్తపఱచెను. అస్వాభావికములగు జాతిభేదములను త్యజించి సర్వసమభావమున ప్రవర్తించుట కర్తవ్యమని స్పష్టీకరించెను. సంఘ సంస్కరణతో బాటు నిరుపమానమైన భాషాసేవను వీరేశలింగ పండితుడు గావించియుండెను. సల్లలితమైన శైలితో అనేక భాషా గ్రంథములను రచించి తెనుగుభాషకు మహోపకారమును గావించియుండెను. అనేక ముఖముల అసామాన్యమైన కృషి గావించి వీరేశలింగముగారు,

ఈపురుషవరేణ్యుని సముచిత రీతిని గౌరవించి ఆంధ్రులు తమ గౌరవమును గాపాడుకొనవలసి యున్నారు. వీరేశలింగము గారితో నన్ని విషయములందు నెల్లను నేకీభవింపక పోవచ్చును. అంతమాత్రమున ఆ మహాత్ముని గౌరవింపక ఔదాసీన్యము వహించుట మహాపచారము. ఆమహాపురుషుని గౌరవించుటచే మనల మనమే గౌరవించుకొన్నవార మగుదుము. మన దేశమును గౌరవించుకొన్నవార మగుదుము. జనులలో ఆత్మగౌరవమును, దేశభక్తియు, అధికరూపమున వ్యక్తమగుచున్న యిక్కాలమునందు సదాచారసంస్థాపకుడై ఆంధ్రదేశముయొక్క నామమును సకల భరతఖండంబునందును సుపరిచయ మగునట్లు చేసిన శ్రీ వీరేశలింగ పండితుని జయంత్యుత్సవమును ప్రతి గ్రామమునందును ప్రతి పట్టణమునందును జరపుట సమంజసము.

పా. న.

---

ఆంధ్రాయుర్వేద ఔషధశాల:—

మూడులక్షల మూలధనముతో ఆంధ్రాయుర్వేద ఔషధశాల చెన్నపురిలో స్థాపింపబడుచున్నది. ఎన్. పట్టాభిరామారావుపంతులు బి. ఏ గారును, రాజా ఎన్. వి. రంగారావు బహదూరుగారును, డాక్టరు ఏ లక్ష్మీపతిగారును డైరెక్టరులుగా నేర్పడిరి. మూలధనము ఒక్కొక్కటి పది రూపాయలచొప్పున 30,000 భాగములు ద్వారా పూర్తి చేయబడును. 20000 రూప్యములింతవరకు వసూలయినవి. ఆయుర్వేద ఔషధములు నమ్మకముగా తయారుచేయించి దూరగ్రామములకు సహితము అందజేయుట ఔషధశాలయొక్క యుద్దేశ్యము. భాగస్వాములుగ చేరదలచినవారు (కార్యదర్శి, ఆంధ్రాయుర్వేదశాల, గ్రీమ్సురోడ్డు, మౌంటురోడ్డు, చెన్నపురి) అని వ్రాయవలెను. ఆయుర్వేదఔషధములు ఆదరణలేక మూలపడినవి. ఈయుద్యమమువలన ఆయుర్వేద వైద్యము బాగుగ వ్యాపనము జెందునని నమ్ముచున్నాము.

---

రామభక్తి:—

చేయబడిన వాగ్దానము చెల్లించుటయందు, దుష్టుల శిక్షించి ధర్మము రక్షించుటయందు, ప్రజాసమ్మతముగ రాజ్యము నేలుటయందు, అద్భుతత్యాగము చూపి యుత్తమ జీవనము గడపిన శ్రీరాముని చరిత్రాస్మరణ నేటివరకును గావింపబడుటలో నాశ్చర్యము లేదు. కాని ఇప్పుడు మిగిలియున్నది వట్టి స్మృతియే.

నంజుండప్పగారు:—

వీరు చిత్తూరుజిల్లా నివాసులు. హైదరాబాదు జీవరక్షాజ్ఞాన ప్రచారక మహామండలి పక్షమున సంచారోపదేశకులు. వీరు నెల్లూరు పురమున నుపన్యసించినారు. వీరు దయామయహృదయులు. అనుక్షణము భగవంతుని దయామయత్వమును వెల్లడించుచు నియు జీవహింసను నిరసించవలెనియు నగు ప్రసంగములు చేయుచుందురు. వారి ప్రసంగములలో నడుమనడుమ స్వవిరచితములగు గీతములు పాడుచుందురు. ఆగీతములు మృదుమధుర పదభరితమై సోమరాధరావుగారి భక్తకర్ణామృతమును స్ఫురింప చేయుచుండును. నంజుండప్పగారి ప్రసంగము లచ్చముగా సోమరాధరావుగారి ప్రసంగములనే పోలియుండును. ఇట్టి నిర్మలహృదయములును సజ్జనులును ప్రచారకులుగా గలిగిన జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలివారి సదుపదేశములు అహింసాబీజములు ఆంధ్రదేశము నందంతట నచిరకాలముననే నాటుకొని సత్ఫలముల నొసంగి పోషకుల సదుద్దేశ్యములు నెరవేరు గాక! ఈమండలిని నిరంతర దీక్షతో రక్షించుచున్న జీవరక్షా నియమవ్రతులగు శ్రీ లాలజీమేఘజీగారిని జీవరక్షా దక్షుడగు సర్వేశ్వరుడు సర్వదా సంరక్షించును గాక!

మం. వెంకటశర్మ.

---

## బ్రాహ్మసమాజము.

—o:o:o—

గొళ్ళాబందగ్రామము బ్రాహ్మసమాజపు సభ తే 25-3-1921ది కమలాపురం గ్రామములో శ్రీయుత రొక్కం బాలకృష్ణారావుగారి అగ్రాసనాధిపత్యము క్రింద జరుపబడెను.

నాటిదినము ప్రథమోపన్యాసకులు యగు శ్రీయుత ఆరధి లింగరాజుగారు సత్సాంగత్యము గూర్చి బహురీతుల ముచ్చటించిరి. తదుపరి గొళ్ళాబంద గ్రామము బోర్డుస్కూల్ ప్రథమోపాధ్యాయులు యగు నీలగిరి కాంతయ్యగారు కూడ క్లుప్తముగా మృదుమధురముగా చిన్నవ్యాసము పఠించిరి. శ్రీయుత యళ్లాయి సన్నయ్యగారు భగవంతునితో సత్సాంగత్యము ముఖ్యమని బహురీతుల ముచ్చటించిరి. తదుపరి సభాధ్యక్షులు భగవంతునితో సాంగత్యమునకు బదులు విగ్రహముతో విగ్రహారాధకులు సాంగత్యము చేయుచు పాపాత్ములగుచున్నారని బహురీతుల [illegible]

# లేఖలు.

ఓ ఆంధ్రదేశమా ?

నీ వలననే భారతమాతకు విముక్తి గలదని మొన్న విజయవాడలో జరిగిన మహాయాత్రి సంఘటన సందర్శనము వలన నాయకులకు దృఢముగ తెలిసినది.

ఆహా ఎంత శుభసూచకము !

,, పుల్లో పెళ్లి కుక్క లడావుడి ''

అన్నట్లు బెజవాడ పుల్లో పెళ్లి చుట్టు ప్రక్కలనున్న ఆదిమాంధ్రుల లడావుడిని ఒకరును గుర్తించలేక పోయినందుకు చాలా విచారకరము. ఆ మహాసభలో, ఎంతమంది నాయకులు నిమ్న జాత్యుద్ధరణ గురించి మాటలాడిరి ? మహాత్ముల వారి మాటను యెందరు తలపోసిరి. ,,ముందు నిమ్నజాత్యుద్ధరణ, తరువాత రెండవమాట '' అను సువాక్యమును యెందరు పలికిరి. ఒక్కరును లేగ. ఆహా యివియన్నియు విల్సన్ గారి నాలుగు నియమముల గారి తెమ్మకొరకలేనా ? ద్రౌపది వస్త్రాపహరణ సమయమున అందరు నోరు మూసుకొని యున్నను, వికర్ణుని ధైర్యపుమాటవలె, నిండు సభలో నొక నాయకుడు (ఆంధ్రేతరుడు) మాత్రము లేచి ,,కొండమీదకి నిమ్నజాతులు రాకూడదను '' బెజవాడలోని కొండమీది దుర్గాలయమున ఇంగ్లీషులో వ్రాయబడిన దానిని జూచి మనసున దుఃఖము బట్టలేక, ఆవ్యక్తి ఖండించుచు మాటలాడెనని యెందరు ఆంధ్రనాయకులు విన గలిగిరి ?

ఓ ఆంధ్రమాత సుపుత్రులారా? నాయకులారా? నిమ్న జాతులకు అన్నము, బట్ట, స్థలము, విద్య కొరకును, అంటుదోషము మాన్పుటకును యిదివరకు మీరు చేసినదేమి? తిలకు స్వరాజ్యనిధి నుండియు, సహాయనిరాకరణ నిధి నుండియు నెంత ధనము వీరి మేలుకొరకు వ్యయపరచిరి. మొన్న జరిగిన, ఏలూరు ద్వితీయ ఆదిమాంధ్ర మహాజన సభకును, యెందరు నాయకులు రా గలిగిరి? వీరి కష్టనిష్ఠురములు ప్రజలకు తెలుపుటకు గాను, ఆంధ్రదేశ వార్తాపత్రికలు, ప్రధాన వ్యాసములు వ్రాసి యెన్నిసారులు ప్రకటించగలిగిరి. నిమ్నజాతుల గురించి, పదే పదే వ్రాయు ,,యంగ్ ఇండియా'' పత్రికలోని వ్యాసములు అనువాదము జేసి యెన్నిమారులు ప్రబోధించ గలిగినవి? ఆంధ్రనాయకులారా? మహాత్ముల వారి అడుగులో నడుగు బెట్టి యెప్పటి వరకు నడువరో అప్పటి వరకు మీకు ముక్తి లేదను మాట నిజము. పైపూతవలె పని జేసిన-చో నలుగురిలో నవ్వుల పాలగుదురని ఘంటాపథముగ చెప్పగలుగుదును. మీ అనుగ్రహమువలన ఆంధ్రదేశము కొంతవరకు తిరిగి చూడ గలిగితిని. నాకు ప్రాప్తించిన అనుభవములు కొన్ని గలవు. ప్రతిచోట ,,మహాత్మ గాంధిజీకా జైయ్'' అను ఒడలు కంపించునట్లు గంభీర ధ్వనులు వినుచుంటిని. ఆ పవిత్ర నాదములో ,,నిమ్న జాత్యుద్ధరణ'' అను పదము ముందుగ యిమిడ్చబడిన దని ఒక్కొక సారి నా నేత్రముల నుండి జలబిందువులు రాలుచుండెడివి. ఆనం [illegible]

చుండెడిది. ,,కొవ్వూరి'' క్రైస్తవ ఫంతుల్ల దౌర్జన్యమును విని చాలా చింతిలితిని. స్థలము లేక తడబడుచున్న, "పెన్నాడ" ఆదిమాంధ్రులలోని యొక తెగవారగు (కొమ్ములవారు) వారి దురవస్థను జూచి దుఃఖించితిని. గునిపూడిలో ఆదిమాంధ్ర తల్లులను పిల్లలకు పాలియ్య నివ్వకుండ నిరోధించి కఠినముగ పని తీసుకొనుచు, ప్రతి సంవత్సరము పది, పదియైదు పసికూనలు పాలుకొరకు అరచి అరచి చనిపోవజేయు, రైతుల క్రౌర్యమును విని, ఈశ్వరునికి శాంతి కొరకు ప్రార్థించుచుంటిని. మడకబట్టి దున్నువాడు లఘుశంకకు గట్టుకు పోయినచో కొరడాదెబ్బలకు గురి కావలసి వచ్చునని, పశువులవలె నడచుచు మూత్రము వదలవలయునని, యజమానుల ఆజ్ఞలు దేశమునకు యెట్టి హిత మొనర్చునో యెవరు చెప్పగలుగుదురు. నాయకులారా! ఎప్పటి వరకు దేశమునకు ఈపాప విమోచనము కలుగదో, అప్పటి వరకు ,,స్వరాజ్య'' సమస్య సున్నయను మహాత్ముల ఉపదేశమునందు దీర్ఘ విశ్వాస ముంచి అన్నము లేక పీనుగలు తిను ఈజాతికి జన్మహక్కులు ప్రసాదించి, అంటుదోషము మాన్పుడు, మాన్పించజేయుడు కొందరు దయగల మహాశయులు దగ్గరకు రమ్మన్నను వారు వచ్చుటకు బెదరుచుండుట చూచితిని. వారి కింకను పులికంపు కొట్టుచున్నదో యేమో యని ఊహించితిని. నిజమైన గో హృదయులమై దేశసేవ చేయుటకు ఆదీనబంధువు మనకు ధైర్యము నొసంగును గాక యని వేడితిని. ,,ఆది హైందవ హృదయ'' మను గ్రంధములోని, ఆదిమాంధ్రుల ప్రకరణమునుండి, ఒకటి రెండు పేజీలు మాత్రము చూడగలిగితిని. అనేక సంగతులు గోచరమయ్యెను.

ప్రతి గ్రామములో ఆదిహిందు, హిందూమహాజనుల సమ్మేళనము జూచి, పూర్వ "క్షీరసాగర మధన" సమయమున గూడిన దేవదానవుల ప్రతిజ్ఞల దృశ్యరంగము జ్ఞాపకమునకు వచ్చుచుండెడిది. అచ్చటచ్చట దేశ భక్తులు చూపిన త్యాగము నా జీవిత కాలములో నెన్నడు మరువదగినది కాదు. ముతకబట్టలు ధరించడములో కూడా గౌరవమున్నదని ముందు ముందుకు నిదియొక "ఫ్యాషన్" లో చేరకుండ నుండుటకు గాను దేశీయులకు మొక్కుచున్నాడను.

ఆదిమాంధ్ర సోదరులారా! రైతుల దౌర్జన్య నఖములనుండి తప్పించుకొనవలయు నని యిచ్ఛగలదేని తక్షణం శ్రీ రాట్నము దేవిని ఆశ్రయింపుడు ఆమె జగదంబ రెండవ స్వరూపము. ఆమె ఆశీర్వాదము వలన జన్మ బానిసత్వము తొలగి స్వతంత్ర జీవనులము కాగలము.

"మాలమాలా" మా పూజలు గైకొని మమ్ముద్ధరించుము. తిరుగ నొకసారి నీ పవిత్రనామము ఆంధ్రలోకమున చాటించబడును గాక. నీ కీర్తి నలుదిశల వ్యాపించి ఆదిమాంధ్రుల పరిశ్రమ గౌరవమును ఆచంద్రార్కము నిలుచును గాక. ఓం తత్సత్.

జాతి సేవకుడు.

**The Dharma Sadhani Press,**

COCANADA.

*All Kinds of Job work*

*in*

**English & Telugu**

*Promptly and Neatly*

*executed.*

# యోగము.

పరోక్షము: అపరోక్షము.

ధర్మజీవనమునకు తోడ్పడు ఉత్తమ గ్రంథరాజము.

భక్తాగ్రేసరులు.

బ్రహ్మానంద కేశవచంద్రసేనచే

విరచితమగు

సుప్రసిద్ధ గ్రంథమునకు

ఆంధ్రీకృతము.

వెల వి. పి. ఖర్చులతో, **5** అణాలు.

వలయువారు:—

ధర్మసాధని కార్యస్థానము,

కాకినాడ.

అని వ్రాయవలయును.

# కేసరి—రత్నత్రయము.

## లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టు, మైల జాస్తిగాను, తక్కువగాను పోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికారోగము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీమాత్ర వ్యాధులను కుదుర్చును. 24. డో రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

## అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి సుఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. [illegible] 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

## అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, [illegible]సమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహౌషధముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,

ఎగ్మోర్, మదరాసు.

# P. SUBBA ROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

# పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

నరసిన వెంట్రుక నలుపుకావడమునకు రంగు.

43. దీని సీసాతో కూడ చుట్టివచ్చియుండు డైరక్షన్లలో కనుపరచినట్లు వుపయోగించినట్లైతే నరసిన వెంట్రుకలను, చెంబడ వెంట్రుకలను నరసినందుకు మునుపు యుండిన నలుపురంగు కన్న అధికముగా పళపళప్పున్ను కలుగజేయును. దీనిని వుపయోగించిన ముఖలక్షణమున్ను వశీకరమును కలిగేది గాకుండా ముసలివార్లు వ్యవస్థులుగాను తోచబడునట్టి శక్తి గలిగినది.

దీని ఖరీదు సీసా 1 కి రూ 1-0-0.

1 మొదలు 6 సీసాలవరకు పం ను. వి. పి. ఖర్చులు అణాలు 7 ప్రత్యేకము,

శ్రేష్ఠమగు గోరోజనము:—తులము 1 కి ఆరు రూపాయ

అతి ఉన్నతమైన పరిమళముగల అత్తర్ దినుసులు:—రోజా పుష్పము, మల్లెపుష్పము, జాజిపుష్పము, మొగిలిపుష్పము, వెలగవేరు, మరువ, మొగలిపూవ్వు, షమాక్ మొదలయిన పుష్పముల యొక్క మొదల్ తరమైన అత్తర్ వగైరాలకు తోలా 1 టికి వెల రూపాయ 1-8-0, వి. పి. చార్జి ప్రత్యేకము.

బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని [illegible] సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి. చార్జి 7 అణాలు అధికము. మావద్ద దొరకు ఆ

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్త క్యాలండరు

విక్రయమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనె వ్రాసుకొనవలయును.

| లోమర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పి, [illegible]

బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యా[illegible]

[illegible]ని డబ్బీతో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-[illegible] పోస్టుఖర్చులు వేరు.

## అమృతాంజనము డిపో,

౧౮౯, ఫేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మద్రాసు.



శ్రీమాన్ వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

55, ఆచారప్పన్ వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలురీతిగా మందులు విక్రయింపబడును. ప్లేగు, కలరా, ఇన్‌ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును. తదితర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎన్. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)
తంతి విలాసము: 'పండిట్', మదరాసు. } డి. దేశికాచార్యులు, జాయింటు ప్రొప్రయిటర్లు.



## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.

**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)